# ఆదిలాబాద్-మంచిర్యాల



# సూర్య

www.suryaa.com

♦ నిర్మల్ ♦ కొమురంభీం ఆసిఫాబాద్

**ఆదివారం 01 డిసెంబర్ 2024 , పేజీలు 06**






## విద్యార్థుల వినూత్న ఆలోచనలతో సమాజ హిత ఆవిష్కరణలు

**- జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్**



**మంచిర్యాల ప్రతినిధి, నవంబర్ 30, సూర్య మేజర్ న్యూస్ :**

విద్యార్థి దశ నుండి విద్యార్థుల వినూత్న ఆలోచనలతో సమాజ హిత ఆవిష్కరణలు రూపొందుతాయని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. శనివారం జిల్లా కేంద్రంలోని ట్రినిటీ ఉన్నత పాఠశాలలో జిల్లా విద్యాశాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన జిల్లా స్థాయి బాల వైజ్ఞానిక ప్రదర్శన 2024-25, జిల్లాస్థాయి ఇన్స్ ఫైర్ అవార్డుల ప్రదర్శన 2023-24 కార్యక్రమానికి మంచిర్యాల నియోజకవర్గ శాసనసభ్యులు కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు, జిల్లా విద్యాశాఖ అధికారి యాదయ్య లతో కలిసి హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. మిగితా2లో

## ప్రజా పాలన విజయోత్సవాలను జిల్లాలో ఘనంగా నిర్వహించాలి

**- జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే**




**ఆసిఫాబాద్ ప్రతినిధి 30 నవంబర్ సూర్య మేజర్ న్యూస్**

ప్రజా పాలన ప్రజా విజయోత్సవాలలో భాగంగా జిల్లాలో చేపట్టనున్న కార్యక్రమాలను అధికారులు సమన్వయంతో కృషి చేసి విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. డిసెంబర్ ఒకటవ తేదీన విజయోత్సవాలలో భాగంగా జిల్లాలోని 739 పాఠశాలలలో సంబంధిత మండల విద్యాధికారుల ద్వారా వ్యాసరచన పోటీలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు.

## పెండింగ్ డబుల్ బెడ్ రూమ్ నిర్మాణాలను పూర్తి చేయాలి

**- జిల్లా కలెక్టర్ రాజర్షి షా**



**ఆదిలాబాదు, 30నవంబర్,సూర్య మేజర్ న్యూస్**

డబుల్ బెడ్ రూమ్ పథకం పై శనివారం జిల్లా కలెక్టర్ రాజర్షిషా తన ఛాంబర్‌లో సంబంధిత అధికారులతో సమావేశం నిర్వహించారు. పెండింగ్‌లో ఉన్న నిర్మాణాలను పూర్తి చేయాలనీ,పనుల పురోగతిని సంబంధిత అధికారులను అడిగి తెలుసుకున్నారు. 2బిహెచ్‌కె హౌసింగ్ స్కీమ్ లబ్ధిదారుల కోసం చర్చించడానికి,ఖరారు చేయడానికి,ఎంపిక ప్రక్రియను సమీక్షించారు. గ్రామీణ ప్రాంతంలోని (567) 2బిహెచ్‌కె ఇళ్ల లబ్ధిదారుల ఎంపికను ఖరారు చేయాలని ఆదేశించారు. గ్రామీణ ప్రాంతాల్లోని అన్ని 2బిహెచ్‌కె ఇళ్లకు మౌలిక సదుపాయాలు కల్పించడానికి 3.40 కోట్లు మంజూరు చేయబడ్డాయి. ఈఈ (పిఆర్) మౌలిక సదుపాయాల కోసం ప్రతిపాదనలను సమర్పించాలి, ఎగ్జిక్యూటింగ్ ఏజెన్సీ నుండి ప్రతిపాదనలు అందిన వెంటనే, సంబంధిత ఎగ్జిక్యూటింగ్ ఏజెన్సీకి అడ్మినిస్ట్రేటివ్ అనుమతి ఇవ్వబడుతుంది. ప్రతిష్ఠాత్మకమైన ప్రభుత్వ కార్యక్రమంగా ప్రతిష్ఠాత్మకంగా నిర్వహించబడుతున్న ఆధునిక నిర్మాణ పద్ధతిలో ఖర్చుతో కూడుకున్న,నిలకడగా ఉండేలా చూపించి, ప్రదర్శన గృహం నిర్మాణానికి ఎంపిడిఓ. కార్యాలయ ఆవరణలో స్థలాన్ని గుర్తించాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్,సంబంధిత అధికారులు, తహసీల్దారు తదితరులు ఉన్నారు

## ప్రఅర్హులైన ప్రతి ఒక్కరికి పరిహారం అందజేత

**జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్**



**మంచిర్యాల,నవంబర్ 30, సూర్య మేజర్ న్యూస్ :**

జాతీయ రహదారుల నిర్మాణంలో భాగంగా మంచిర్యాల-వరంగల్-ఖమ్మం-విజయవాడ జాతీయ రహదారి 163జి నిర్మాణంలో భూములు కోల్పోయిన అర్హులైన ప్రతి ఒక్కరికి పరిహారం అందించే విధంగా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. శనివారం జిల్లా కేంద్రంలోని రాజస్వ మండల అధికారి కార్యాలయంలో జాతీయ రహదారి విస్తరణలో బాధితుల కోల్పోయిన వివరాలను మంచిర్యాల రాజస్వ మండల అధికారి శ్రీనివాస్ రావు తో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జాతీయ రహదారి 163జి 384 కిలోమీటర్ల మేర ఉంటుందని, రహదారి నిర్మాణంలో భూములు కోల్పోయిన వారి జాబితా ప్రకారం బాధితులకు నష్టపరిహారం చెల్లించడం జరిగిందని, ఆర్బిట్రేషన్ కొరకు దరఖాస్తు చేసుకున్న వారికి పరిహారం అందించేందుకు చర్యలు తీసుకోవాలని తెలిపారు. మొదటి జాబితాలో పరిహారం అందని అర్హత గల వారు సంబంధిత పత్రాలు, బ్యాంక్ పాస్ పుస్తకాలతో సంప్రదించినట్లయితే రికార్డులు పరిశీలించి సరిగ్గా ఉన్నట్లు నిర్ధారణ జరిగితే సంబంధిత లబ్దిదారుల నుండి అక్విటెన్సీ తీసుకొని పరిహారం చెల్లించే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. భూములలో చెట్లు, బోర్లు, పైప్‌లు ఉన్నట్లయితే సంబంధిత ఫొటోలు తీసుకొని ప్రక్క భూమి రైతు వద్ద సంతకం తీసుకొని తహశిల్దార్ కార్యాలయంలో దరఖాస్తు చేసుకోవాలని, నిర్దేశిత ధరల ప్రకారం పరిహారం చెల్లించడం జరుగుతుందని, నష్టపోయిన వారు ఆలస్యం చేయకుండా త్వరగా దరఖాస్తు చేసుకునేలా అవగాహన కల్పించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## పెద్దపులి దాడిలో వ్యక్తికి గాయాలు

**- భయాందోళనలో ప్రజలు**

**సిర్పూర్ టి సెప్టెంబర్ 30, సూర్య మేజర్ న్యూస్**

సిర్పూర్ నియాకవర్గంలో పెద్దపులి సంచారం అధికారులు, ప్రజలను భయభ్రాంతులకు గురిచేస్తుంది. శుక్రవారం కాగజ్నగర్ మండలం గన్నారం సమీపంలో ఒక మహిళపై దాడి చేసి చంపివేయగా,శనివారం ఉదయం సిరిపూర్ మండలంలోని దుబ్బగూడా, ఇటుకలపాడు మధ్యలో పత్తి చేనులో పనులు చేస్తున్న దుబ్బగూడ గ్రామానికి చెందిన రౌతు సురేష్ పై దాడి చేయగా ,అతని భార్య సుజాత ధైర్య సాహసాలు ప్రదర్శించి అరుస్తూ,పులిపై చేతి కొడవలితో కొట్టడంతో పులి అక్కడి నుంచి పారిపోయింది. తీవ్రంగా గాయపడిన సురేష్‌ని సిర్పూర్ సామాజిక ఆసుపత్రికి తరలించి ప్రథమ చికిత్స నిర్వహించి మెరుగైన వైద్య సేవల గురించి కాగజ్నగర్‌కి తరలించారు. పక్కనే ఉన్న బోయరా ఆనంద్ ముందుగా పులులను చూసినట్టు రెండు పులులు ఉన్నాయని,చూస్తుండగానే కేకలు వినవచ్చాయని వెళ్లి చూసే వరకు సురేష్‌పై పులి దాడి చేసిందని పేర్కొన్నారు. మొత్తానికి సిర్పూర్ పరిసర ప్రాంతాల్లో రెండు పులులు సంచారిస్తున్నాయా లేక ఒకే పులి దాడి చేసి అటువైపు వెళ్లిందా అన్న విషయాలపై అటవీశాఖ అధికారులు లెక్కలు తేల్చాల్సింది ఉంది. పులి సంచారంతో మండలంలోని పరిసర గ్రామాల ప్రజలు భయాందోళన చెందుతున్నారు.



## ప్రఅడవిని రక్షించుకొని భావి తరాలను కాపాడుకుందాం

**- జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే**

**ఆసిఫాబాద్, 30 నవంబర్ సూర్య మేజర్ న్యూస్**



అడవిని రక్షించుకొని భావి తరాలను కాపాడుకుందామని జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే అన్నారు. శనివారం జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కలెక్టరేట్ భవన సమావేశ మందిరంలో నిర్వహించిన జిల్లా స్థాయి అటవీ రక్షణ కమిటీ సమావేశానికి జిల్లా అటవీ అధికారి నీరజ్ కుమార్, అదనపు ఎస్. పి. ప్రభాకర్ రావు, రాజస్వ మండల అధికారి లోకేశ్వర్ రావు తో కలిసి పోలీస్, రెవెన్యూ, అటవీ, గ్రామీణాభివృద్ధి, అగ్నిమాపక, విద్యుత్ శాఖల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ అడవుల సంరక్షణ భావి తరాలకు ముఖ్యమని, ప్రతి ఒక్కరు తమ బాధ్యతగా అటవీ సంరక్షణ బాధ్యతగా తీసుకోవాలని తెలిపారు. మిగితా....2లో

## విద్యార్థుల వినూత్న ఆలోచనలతో సమాజ హిత ఆవిష్కరణలు

**- జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్**

**మొదటి పేజీ తరువాయి...**




ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి కృషి చేస్తూ విద్యార్థులకు అన్ని సౌకర్యాలతో కూడిన నాణ్యమైన విద్యను అందించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని, తరగతులకు అవసరమైన ఉపాధ్యాయుల నియామకాన్ని చేపట్టి విద్యార్థులకు కార్యచరణ ప్రకారం విద్యా బోధన అందించేందుకు కృషి చేయడం జరుగుతుందని తెలిపారు. విద్యార్థులలో దాగి ఉన్న నైపుణ్యతను వెలికి తీసి భవిష్యత్తులో మరిన్ని ప్రజా ప్రయోజనకర అంశాల సాధన దిశగా ప్రోత్సహించడం జరుగుతుందని తెలిపారు. ఇన్స్ పైర్ అవార్డులలో జిల్లా, రాష్ట్ర, జాతీయ స్థాయిలలో అత్యుత్తమ ప్రతిభ గల విద్యార్థులను ఎంపిక చేసి వారి ఆవిష్కరణలను ప్రోత్సహించడం జరుగుతుందని, విద్యార్థులకు గుర్తింపు రావడంతో పాటు నగదు బహుమతి అందించడం జరుగుతుందని తెలిపారు. విద్యార్థులు చదువుతో పాటు ప్రజలకు ఉపయోగపడే నూతన ఆవిష్కరణ సాధనలో ముందు ఉండేలా చర్యలు తీసుకోవడం జరుగుతుందని, విద్యార్థుల నూతన ఆలోచనల ద్వారా ఆవిష్కరణలను రూపొందించి విజయం బాటలో నడిపించాలని, దేశ అభివృద్ధికి దోహదపడాలని తెలిపారు. విద్యార్థులు చదువుతో పాటు సైన్స్ ను వినియోగించి ఆవిష్కరణలను రూపొందించేలా ఉపాధ్యాయులు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని తెలిపారు. విద్యార్థులు రూపొందించిన ఆవిష్కరణలను గణతంత్ర దినోత్సవం, స్వాతంత్ర దినోత్సవ వేడుకలలో ప్రత్యేకంగా స్టాల్స్ ఏర్పాటు చేసి ప్రదర్శించడం జరుగుతుందని, సమాజంలోని సామాన్య సమస్యలకు సరైన పరిష్కారం చూపుతూ విద్యార్థుల రూపొందించే ఆవిష్కరణలకు ఎంతో గుర్తింపు వస్తుందని తెలిపారు. తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు సమాజ హిత విద్యార్థుల ఆలోచనలను ప్రోత్సహించాలని, వారు అందించే వినూత్న ఆలోచనల ద్వారా భవిష్యత్తు సమాజానికి ఉపయోగపడే ఆవిష్కరణలు రూపొందుతాయని తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థులు చేసిన సాంస్కృతిక ప్రదర్శనలు అందరిని ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో సంబంధిత శాఖల అధికారులు, పాఠశాల యాజమాన్యం, విద్యార్థినీ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ వసతి గృహ విద్యార్థులకు నాణ్యమైన భోజనాన్ని అందించాలి

**- జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కిషోర్ కుమార్**






**నిర్మల్ నవంబర్ 30, సూర్య మేజర్ న్యూస్**

ప్రభుత్వ వసతి గృహ విద్యార్థులకు నాణ్యమైన భోజనాన్ని అందించాలని జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కిషోర్ కుమార్ అధికారులను ఆదేశించారు. శనివారం సాయంత్రం కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో ఎస్సీ, ఎస్టీ వసతి గృహ ప్రిన్సిపాల్ లు, అధికారులు, సిబ్బందితో సమావేశం ఆయన నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ, ప్రభుత్వ వసతి గృహాల్లో చదివే ప్రతి విద్యార్థికి మెనూ ప్రకారం నాణ్యమైన, రుచికరమైన భోజనాన్ని అందించాలని ఆదేశించారు. మండలాల వారిగా వసతి గృహాల్లో ఉన్న విద్యార్థుల సంఖ్య, అందిస్తున్న భోజన, వసతి వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. నాణ్యమైన కూరగాయలు, సరుకులు మాత్రమే వంటకు వినియోగించాలన్నారు. కూరగాయల సరఫరాదారులు వసతిగృహాలకు నాణ్యమైన కూరగాయలు, చికెన్, మటన్, కోడిగుడ్లు, అరటి పండ్లు, పాలు ఇతర సరుకులను సరఫరా చేయాలన్నారు. సరఫరాదారులు అందించిన వస్తువుల నాణ్యతను ప్రిన్సిపాల్ లు పరిశీలించాలని, వస్తువుల నాణ్యత సరిగా లేనట్లయితే వాటిని తిరిగి వెనక్కి పంపించాలని సూచించారు. కుళ్ళిన, నిల్వ ఉంచిన కూరగాయలు, చికెన్, మటన్, కోడిగుడ్లను ఎట్టి పరిస్థితుల్లోనూ వంటకు ఉపయోగించరాదన్నారు. కూరగాయలను నేరుగా నేలమీద ఉంచకుండా తగిన ఏర్పాట్లు చేయాలని, వంటకు ముందు కూరగాయలను ఉప్పు నీటితో కడగాలని సూచించారు. వంటగది, స్టోర్ రూమ్, డైనింగ్ హాలును ప్రతి రోజు శుభ్రపరచుకోవాలన్నారు. వంట సిబ్బంది వ్యక్తిగత పరిశుభ్రత పాటిస్తూ, వంటకు ముందు చేతులు, కాళ్లను పరిశుభ్రంగా కడుక్కోవాలన్నారు. వంట చేసే సమయంలో తప్పనిసరిగా హెడ్ క్యాప్, మాస్క్, ఆప్రాన్ ధరించాలని, వంట పాత్రలను డిష్ వాష్ర్తతో శుభ్రపరచాలన్నారు. విద్యార్థులకు పరిశుభ్రమైన తాగునీటిని మాత్రమే అందించాలన్నారు. బియ్యం, పప్పు దినుసులను ఎప్పటికప్పుడు శుభ్రపరచాలన్నారు. వంట సరుకులు వసతి గృహానికి రాగానే వస్తువుల గడువు తేదీని రిజిస్టర్లలో నమోదు చేసి ఎప్పటికప్పుడు తనిఖీ నిర్వహించాలన్నారు. ఎట్టి పరిస్థితుల్లోనూ గడువు తీరిన వస్తువులను వంటకు ఉపయోగించరాదని తెలిపారు. మరుగుదొడ్లను, వసతి గృహ పరిసరాలను ఎప్పటికప్పుడు శుభ్రం చేస్తూ పరిశుభ్రతను పాటించాలని తెలిపారు. విద్యార్థుల ఆరోగ్య పరిస్థితిలను పర్యవేక్షిస్తూ, విద్యార్థులు, ఉపాధ్యాయులతో మెస్ కమిటీలు నిర్వహించాలన్నారు. షిఫ్టుల వారిగా ఉపాధ్యాయులు వసతి గృహాల్లో బస చేయాలన్నారు. విద్యార్థులకు నాణ్యమైన భోజనాన్ని అందించడంలో నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు ఉంటాయని ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ హెచ్చరించారు. ఈ సమావేశంలో ఎస్సీ సంక్షేమ అధికారి రాజేశ్వర్ గౌడ్, డిటిడిఒ అంబాజీ, ప్రిన్సిపాల్ ల్లు, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## కోలాం గూడా గ్రామాన్ని సందర్శించిన మహిళా కమిషన్ సభ్యురాలు

**పెంబి, నవంబర్ 30,సూర్య మేజర్ న్యూస్:**

మండలంలోని షెట్పెల్లి కొలాంగూడ గ్రామాన్ని శనివారం తెలంగాణ రాష్ట్ర మహిళా కమిషన్ సభ్యురాలు కుమ్ర ఈశ్వరి బాయి, పివిటిజి ఏపీవో మోస్రం మనోహర్ తో కలిసి సందర్శించారు. పలు గ్రామాల్లోని రోడ్లు,నీటి సౌకర్యాలు, పాఠశాలను పరిశీలించారు.అనంతరం గ్రామంలోని ఆదర్శ అంగన్వాడి కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసి పిల్లల కు అందించే పౌష్టిక ఆహారాన్ని పరిశీలించారు. నూతన గ్రామ కమిటీ హాల్ ఏర్పాటు చేయాలని గ్రామస్తులు అన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర మహిళా కమిషన్ సభ్యురాలు ఈశ్వర్ బాయి, పివిటీజీ ఏపీవో మోస్రం మనోహర్ కు గ్రామస్థులు వినతి పత్రాన్ని అందజేసారు. ఈ కార్యక్రమంలో జేడీఎం నాగభూషణం, ఐటిడిఏ సూపర్వైజర్ గంగాధర్,రమేష్, స్థానికులు తదితరులు పాల్గొన్నారు.



## ప్రజా పాలన విజయోత్సవాలను జిల్లాలో ఘనంగా నిర్వహించాలి - జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే

**మొదటి పేజీ తరువాయి...**

జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలలలో ప్రాథమిక మౌలిక సదుపాయాలను బలోపేతం చేసేందుకు ప్రభుత్వం అమ్మ ఆదర్శ పాఠశాలల పథకం ద్వారా జిల్లాలోని 739 పాఠశాలలకు గాను 446 పాఠశాలలలో 17 కోట్ల 74 లక్షల రూపాయల నిధులతో పనులు చేపట్టి 90 శాతం పూర్తి చేయడం జరిగిందని తెలిపారు. కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాలలో ఒప్పంద పద్ధతిన 58 ఉపాధ్యాయ ఖాళీలలో 28 భర్తీ చేయడం జరిగిందని, డి. ఎస్. సి. ద్వారా కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాలలో పని చేయుచున్న వారు రెగ్యులర్ ఉపాధ్యాయులుగా ఎంపికైనందున ఏర్పడిన ఖాళీలతో పాటు క్యారీ ఫార్వర్డ్ ఖాళీలు త్వరలో నోటిఫికేషన్ ద్వారా నింపేందుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాలలో నాన్ టీచింగ్ ఖాళీలు 46 ఉన్నాయని, ఉన్నత అధికారుల ఆదేశాల ప్రకారం మండల పరిధి యూనిట్ గా తీసుకొని సదరు మండల కమిటీ ద్వారా ఖాళీలు నింపేందుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. పాఠశాలలలో సన్న బియ్యం పథకం ద్వారా మధ్యాహ్న భోజనం అందించడం జరుగుతుందని, ప్రభుత్వ పాఠశాలలను చదువుతున్న విద్యార్థుల హాజర నమోదును ఫేస్ రికగ్నైజేషన్ ఆప్ ద్వారా అమలు చేయడం జరుగుతుందని తెలిపారు. జిల్లాలోని 15 మండలాలలో రూమ్ టు రీడ్ స్వచ్ఛంద సంస్థ సహకారంతో మోడల్ లైబ్రరీలు ప్రారంభించడం జరిగిందని, 106 మండల పరిషత్ ప్రాథమిక ఉన్నత పాఠశాలలలో లైబ్రరీ రాక్స్ ఏర్పాటు చేయడం జరిగిందని, 621 మండల పరిషత్ ప్రాథమిక, ప్రాథమికోన్నత పాఠశాలలకు గ్రంథాలయ పుస్తకాలు అందజేయడం జరిగిందని తెలిపారు. భారత్ ఎలక్ట్రానిక్స్ లిమిటెడ్ వారి మొబైల్ సైన్స్ ల్యాబ్ ను ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు.

## అడవిని రక్షించుకొని భావి తరాలను కాపాడుకుందాం- జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే

**మొదటి పేజీ తరువాయి...**

సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో పని చేసి అడవులను రక్షించాలని, అక్రమ ఆక్రమణ జరగకుండా కాపాడాలని, అక్రమ స్మగ్లింగ్ అరికట్టాలని అన్నారు. విద్యుత్ తీగలను అమర్చి వన్య ప్రాణులకు హాని కలిగించే వారి పట్ల కఠిన చర్యలు తీసుకోవాలని తెలిపారు. అటవీ ప్రాంతంలో పంటలను కాపాడుకోవడానికి రైతులు విద్యుత్ తీగలను అమర్చడంతో కొన్ని సందర్భాలలో రైతులు , కూలీలకు హాని కలుగుతుందని, నియంత్రణ దిశగా చర్యలు తీసుకొని రైతులకు అవగాహన కల్పించాలని తెలిపారు. ప్రస్తుతం జిల్లాలో పులులు సంచరిస్తున్నందున అప్రమత్తత చర్యలు తీసుకోవాలని, వాటి బారిన ప్రజలు పడకుండా అవగాహన కల్పించాలని తెలిపారు. డిసెంబర్ నుంచి ఏప్రిల్ వరకు అడవిలో ఆకుల వలన మంటలు వ్యాపించి చెట్లు కాలిపోకుండా జాగ్రత్త చర్యలు చేపట్టాలని తెలిపారు. వెదురు మొక్కలను పెంచేందుకు ప్రభుత్వ స్థలాన్ని గుర్తించాలని, పశువుల మేత కొరకు అడవిలో అనువైన స్థలాన్ని గుర్తించాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆసిఫాబాద్ డి. ఎస్. పి. కరుణాకర్, జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి దత్తారాం, అదనపు గ్రామీణాభివృద్ధి అధికారి రామకృష్ణ, జిల్లా పశు సంవర్ధక అధికారి సురేష్, తహసిల్దార్లు, ఎఫ్. ఆర్. ఓ.లు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయులు అంకిత భావంతో పనిచేస్తేనే గుర్తింపు ఉంటుంది

**సోన్, నవంబర్ 30 సూర్య మేజర్ న్యూస్:**

ఉపాధ్యాయులు అంకిత భావంతో పనిచేస్తేనే విద్యార్థుల భవిష్యత్తు బాగుంటుందని,వారు కూడా సమాజంలో గుర్తింపు పొందుతారని మండల విద్యాధికారి తొడిశెట్టి పరమేశ్వర్ అన్నారు.మండలం లోని జాఫ్రాపూర్ ఉన్నత పాఠశాలలో తొమ్మిది సంవత్సరాల పాటు ఆంగ్ల ఉపాధ్యాయునిగా పనిచేసి ఉద్యోగ విరమణ చెందిన చింత ముత్తన్న సన్మాన కార్యక్రమంలో పాల్గొని ఆయన ప్రసంగించారు.ఈ కార్యక్రమంలో అమ్మ ఆదర్శ పాఠశాల ఛైర్మెన్ రేవతి,వివిధ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, గ్రామస్తులు ఉపాధ్యాయులు నాగేశ్ కుమార్, అనిత,విజయమాల,ఆసిఫ్ అలీ,శ్రీనివాస్ రావ్,విద్యార్థులు పాల్గొన్నారు.



## ప్రజల కష్టసుఖాల్లో పాలుపంచుకుంటా - ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్

**జన్నారం, నవంబర్ 30, సూర్య మేజర్ న్యూస్ :**

ప్రజల సమస్యల పరిష్కారమే ప్రభుత్వ ధ్యేయమని, ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై ప్రత్యేక దృష్టి సారించడం జరుగుతుందని, ప్రజల కష్టసుఖాల్లో పాలు పంచుకుంటూ



ముందుకు సాగుతున్నానని ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ అన్నారు. శనివారం జన్నారం మండలంలో బొజ్జు పటేల్ సుడిగాలి పర్యటన చేశారు. మహమ్మదాబాద్, చింతగూడ, కిష్టాపూర్, మురిమడుగు, కలమడుగు గ్రామాల్లో డీసీఎంఎస్, ఐకెపి, సింగిల్ విండోల ద్వారా ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను బొజ్జు పటేల్ ప్రారంభించారు. అనంతరం పొనకల్ రైతు వేదికలో జరిగిన రైతుల పండుగ కార్యక్రమంలో పాల్గొని సీఎం ప్రత్యక్ష ప్రసారాన్ని వీక్షించారు. అలాగే మండల పరిషత్ సమావేశ మందిరంలో సీఎంఆర్ఎఫ్ చెక్కులను లబ్ధిదారులకు అందజేశారు. రేండ్లగూడలో ఇటీవల తాజా మాజీ ఎంపీటీసీ దాముఖ మమత తల్లి మృతి చెందడంతో ఆమె ఇంటికి వెళ్లి కుటుంబాన్ని పరామర్శించారు. ఈ సందర్భంగా ప్రజలనుద్దేశించి ఎమ్మెల్యే బొజ్జు పటేల్ మాట్లాడుతూ ఎన్నికల్లో ఇచ్చిన హామీలన్నీ తూచా తప్పకుండా అమలు చేయడం జరుగుతుందని పనీపాటా లేని వాళ్ళు చేస్తున్న ఆరోపణలను తాము పట్టించుకోబోమన్నారు. గ్రామాల అభివృద్ధికి పెద్దపీట వేస్తు ప్రభుత్వం ముందుకు సాగుతుందని, తన పదవి కాలంలో నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తానని హామీ ఇచ్చారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో పనిచేసే ప్రభుత్వానికి మద్దతు ఇస్తారనే నమ్మకం తనకు ఉందని, ప్రజలే దేవుళ్లని అలాంటి ప్రజలను కంటికి రెప్పలా కాపాడుకుంటామని అన్నారు. ఈ కార్యక్రమాల్లో ఎమ్మార్వో రాజ మనోహర్ రెడ్డి, ఎంపీడీవో శశికళ, ఇన్చార్జి ఎంపీఓ జలంధర్, మండల కాంగ్రెస్ అధ్యక్షులు ముజాఫర్ అలీ ఖాన్, పొనకల్ సహకార సంఘం చైర్మన్ అల్లం రవి, జిల్లా మండల నాయకులు మిక్కిలినేని రాజశేఖర్, మచ్చ శంకరయ్య, సయ్యద్ ఇసాక్, మహమ్మద్ రియాజుద్దీన్, మామిడిపల్లి ఇందయ్య, ముత్యం సతీష్, దుమల్ల రమేష్, బీనవేని గంగన్న యాదవ్, దుర్గం లక్ష్మీనారాయణ, కంప సుధీర్, తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ స్థాయి యూనివర్సిటీ పోటీలకు జిల్లా క్రీడాకారుల ఎంపిక

**నస్పూర్, నవంబర్ 30, సూర్య మేజర్ న్యూస్:**

యూనివర్సిటీ జోనల్ స్థాయి బాక్సింగ్ పోటీలలో పాల్గొనుటకు జిల్లా నుండి ఇద్దరు అమ్మాయిలు ఎంపికయ్యారు. వీరిలో జెఎన్ టీ యూహెచ్ యూనివర్సిటీ నుండి నబిల ఆనం, కాకతీయ యూనివర్సిటీ నుండి అలేఖ్య ఎంపిక అయ్యారు. బాక్సింగ్ క్రీడాకారులను మంచిర్యాల జిల్లా బాక్సింగ్ అసోసియేషన్ సెక్రెటరీ బోయిని రాజ్ కుమార్ అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అసోసియేషన్ నిర్వహించే ఉచిత వేసవి బాక్సింగ్ శిక్షణ శిబిరాలను ఉపయోగించుకొని జిల్లా నుండి జాతీయ స్థాయి లో పాల్గొనటం శుభ పరినామం అన్నారు. పదుల సంఖ్యలో జిల్లా నుండి జాతీయ స్థాయి లో పాల్గొంటున్న క్రీడాకారులకు ప్రభుత్వం నుంచి సహాయ సహకారాలు అందిస్తే మరిన్ని ఫలితాలు వస్తాయని తెలిపారు .రానున్న రోజుల్లో అసోసియేషన్ ఆధ్వర్యంలో ప్రతి మండలానికి బాక్సింగ్ శిక్షణ శిబిరాలను ఏర్పాటు చేస్తామని రాష్ట్ర, జాతీయ స్థాయిలో క్రీడాకారులను తయారు చేయటం తమ లక్ష్యం అన్నారు. క్రీడాకారులను అధ్యక్షుడు పాదం రవీందర్, చైర్మన్ మైసూర్, సీఐఎస్ఎఫ్ బాక్సింగ్ క్రీడాకారుడు పాదం మహేందర్, కోచ్ జగత్ సాయి , సందీప్, అశోక్ అభినందించారు.



## అడవులను సంరక్షించడం అందరి బాధ్యత

**కెరమెరి సూర్యమేజర్ న్యూస్**

అడవులను సంరక్షించడం అందరి బాధ్యత అని దనోరా సెక్షన్ అధికారి మల్లయ్య అన్నారు. శనివారం సెక్షన్ పరిధిలోని ధనోర, శివగూడ, సుర్దాపూర్ గ్రామాల్లో బీట్ అధికారిని స్వప్నతో కలిసి ప్రజలకు అడవికి నిప్పు పర్యావరణ ముప్పు, అటవీ జంతువుల




సంరక్షణ పై అవగాహన కల్పించి పోస్టర్ విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాట్లాడుతూ గిరిజనులకు గతంలో ఇచ్చిన ఆర్ఓఎఫ్ఆర్ పట్టాలు ఉన్నంత వరకు మాత్రమే భూమి సాగు చేసుకోవాలని తెలిపారు. ఎక్కువగా సాగు చేస్తే పిడి చట్టం కింద కేసు నమోదు చేయాల్సివస్తుందని తెలిపారు. అలాగే అడవిలో దొరికే ఇప్పపువ్వు ఇతర పండ్ల సేకరణ ద్వారా ఆర్థికంగా ఎదగాలని సూచించారు. అటవీ సంరక్షణలో గ్రామస్తులు తమకు సహకరించాలని కోరారు. అక్రమ కలప తరలించకుండా ఎప్పటికప్పుడు పటిష్టమైన చర్యలు చేపట్టడం జరుగుతుందన్నారు. ఎవరైనా అక్రమంగా కలప తరలిస్తే అటవీ అధికారులకు తెలియజేయాలని తెలిపారు. అటవీ ప్రాంతంలో అక్రమంగా విద్యుత్ తీగలు అమర్చితే పీడీ యాక్ట్ కింద కేసు నమోదు చేయడం జరుగుతుందని తెలిపారు. అటవీ ప్రాంతంలో నిప్పు పెట్టకూడదని అది పర్యావరణానికి ముప్పు కలిగిస్తుందన్నారు. అటవీ జంతువుల సంరక్షణ వల్ల పర్యావరణ సమతుల్యం సాధ్యమవుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో అనిమల్ ట్రాకర్ దేవరావు గ్రామస్తులు ఆత్రం రాము, సిడాం రాజు, మారుతీ పాల్గొన్నారు.

## షాది ఖాన స్థలం ముస్లిం మైనార్టీలకు ఇప్పించిన ఎమ్మెల్యే గడ్డం వినోద్

**బెల్లంపల్లి, నవంబర్ 30, సూర్య మేజర్ న్యూస్:**

గత కొద్ది సంవత్సరాలుగా అపరిస్కృతంగా ఉన్న బెల్లంపల్లి పట్టణంలోని షాదిఖాన స్థలం ముస్లిం మైనార్టీలకు ఎమ్మెల్యే గడ్డం వినోద్ ఇప్పించడం పట్ల తమకెంతో సంతోషంగా ఉందని కాంగ్రెస్ మైనార్టీ నాయకులు తెలిపారు శనివారం బెల్లంపల్లి ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాజీ మున్సిపల్ కోఆప్షన్ సభ్యుడు ఎండి నిజాముద్దీన్, బ్లాక్ కాంగ్రెస్ ప్రెసిడెంట్ ఎండి నయీమ్ లు మాట్లాడారు. గతంలో పదేళ్లపాటు బీ ఆర్ ఎస్ పార్టీ ఎమ్మెల్యేగా పని చేసిన దుర్గం చిన్నయ్య షాది ఖానా స్థలం కబ్జా అవుతున్న విషయాన్ని ఏమాత్రం పట్టించుకోలేదు అన్నారు. దుర్గం చిన్నయ్య ముస్లిం మైనార్టీలకు తీరని అన్యాయం తలపెట్టారని వారు ఆరోపించారు. షాది ఖానా స్థలం కబ్జా అవుతున్న విషయంపై ఇటీవల జరిగిన ప్రజా దర్బార్ లో ఎమ్మెల్యే గడ్డం వినోద్ వెంకటస్వామికి విన్నవించగా ఆయన వెంటనే స్పందించి మండల రెవెన్యూ, బెల్లంపల్లి పోలీసు యంత్రంగాన్ని అక్కడికి రప్పించి షాది ఖానా స్థలంపై రెవెన్యూ శాఖచే సర్వే చేయించి రెండెకరాల భూమిలో 1.14 ఎకరాల భూమి కి హద్దులు నిర్ణయించారని వారు పేర్కొన్నారు. ఇందుకు బెల్లంపల్లి ఏసిపి రవికుమార్, ఆర్డిఓ పి.హరికృష్ణ తహసిల్దార్ జోష్న, వన్ టౌన్, రూరల్, తాండూర్ సీ ఐ లు రెవెన్యూ పోలీస్ ఎంతో సహకరించారన్నారు. పదేళ్లు నియోజకవర్గ అభివృద్ధిని పట్టించుకోని దుర్గం చిన్నయ్య నియోజకవర్గ అభివృద్ధికి ఎంతో కృషి చేస్తున్న గడ్డం వినోద్ పై దుర్గం చిన్నయ్య చేస్తున్న అబద్ధపు ప్రకటనలు గర్హనీయమన్నారు. దుర్గం చిన్నయ్య ఎమ్మెల్యే జోలికి వస్తే ఊరుకునేది లేదని వారు హెచ్చరించారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎం డీ ఓజీయార్, ఎండి అన్వర్ ఖాన్, ఎండి జావేద్ ఖాన్, ఎండి ఫిరోజ్ ఖాన్, అక్రముద్దీన్, సలీం భాయ్ షకీల్భాయ్ ,ఎండి అఫ్జల్ బాయ్, ఎండి హమీద్ తదితరులు లు పాల్గొన్నారు.




### అధికారుల నిర్లక్ష్యం వల్లనే

## పులి దాడిలో మహిళా మృతి

**ఉట్నూర్ నవంబర్ 30 సూర్య మేజర్ న్యూస్**

అటవీ శాఖ అధికారుల నిర్లక్ష్యంతోనే పెద్దపులి దాడిలో మహిళ మృతి చెందిందని ఆదివాసి విద్యార్థి సంఘం రాష్ట్ర కన్వీనర్ సిడాం జంగుదేవ్ అన్నారు. శనివారం ఉట్నూర్ మండల కేంద్రంలో



ఆదివాసి నాయకులతో కలిసి ఆయన మాట్లాడుతూ.. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో పెద్ద పులి తిరుగుతున్న అధికారులు ప్రజలను అప్రమత్తం చేయడంలో విఫలమయ్యారన్నారు. అలాగే టైగర్ జోన్ అనే పేరుతో గిరిజనులను భయపెట్టడం తప్పా అధికారులు ఆదివాసీ గిరిజనుల కి చేసింది ఏమి లేదన్నారు. ఆసిఫాబాద్ జిల్లాలో పులి దాడిలో మరణించిన మహిళలకు ప్రభుత్వం అండగా నిలబడ్డ వారి కుటుంబానికి అన్నివిధాలుగా ఆడుకోవాలని డిమాండ్ చేసారు. అలాగే ఆటవి అధికారులు వెంటనే స్పందించి పెద్దపులిని ఆటవిప్రంతానికి తరాలించాలన్నారు.

## ఆర్కే పి సివిల్ కార్యాలయంలో ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి జన్మదిన వేడుకలు

**రామకృష్ణాపూర్, నవంబర్ 30, సూర్య మేజర్ న్యూస్.**

చెన్నూర్ ఎమ్మెల్యే గడ్డం వివేక్ వెంకటస్వామి 67వ జన్మదినాన్ని పురస్కరించుకొని మందమర్రి ఏరియా రామకృష్ణాపూర్ సివిల్



కార్యాలయంలో శనివారం ఉదయం కార్మికుల సమక్షంలో నీలం శ్రీనివాస్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు పల్లె రాజు ఆధ్వర్యంలో ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి బర్త్ డే కేకును కట్ చేసి కార్మికులు ఆనంద ఉత్సవాలు మధ్య వేడుకలు జరుపుకున్నారు, ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, వివిధ వార్డ్ కౌన్సిలర్లు, సింగరేణి కార్మికులు, కాంట్రాక్ట్ కార్మికులు, మహిళా కార్మికులు పాల్గొన్నారు.

### దేశం గర్వించదగ్గ శాస్త్రవేత్త

## జగదీష్ చంద్రబోస్

**భైంసా రూరల్,నవంబర్ 30,సూర్య మేజర్ న్యూస్**

భైంసా మండలంలోని చుచుంద్ ప్రాథమిక పాఠశాలలో ప్రముఖ భారతీయ శాస్త్రవేత్త జగదీష్ చంద్రబోస్ 166వ జయంతిని పురస్కరించుకొని వారి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళ్ళు అర్పించారు.ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు పి.సురేష్ మాట్లాడుతూ ప్రపంచానికి విజ్ఞాన జ్యోతులు పంచిన శాస్త్రవేత్తలో దేశం గర్వించదగ్గ శాస్త్రవేత్త జగదీష్ చంద్రబోస్ అని, మొక్కలకుప్రాణం ఉందని తన పరిశోధనల ద్వారా నిరూపించిన మహానీయు డని,విద్యార్థులు ఆయన్ని ఆదర్శంగా తీసుకొని భావిశాస్త్రవేత్తలుగా ఎదగాలని అన్నారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు గణపతి,పండరి,జి.రాజేశ్వర్,విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



నేటి దినపత్రిక సూర్య

ఆదివారం 01 డిసెంబర్ 2024

## చారిత్రాత్మక ప్రదేశాల వద్ద సుందరీకరణ పనులను చేపట్టాలి - జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్

**నిర్మల్ నవంబర్ 30, సూర్య మేజర్ న్యూస్**





చారిత్రాత్మక ప్రదేశాల వద్ద సుందరీకరణ పనులను చేపట్టాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అధికారులను ఆదేశించారు. శనివారం పట్టణంలోని శ్యామ్ ఘడ్ కోట, ధర్మసాగర్ చెరువు (మినీ ట్యాంక్ బండ్)ను కలెక్టర్ అధికారులతో కలిసి సందర్శించారు. శ్యామ్ ఘడ్ కోట వద్ద చేపట్టనున్న ఫుట్ పాత్, రోడ్డు వెడల్పు, విద్యుత్ దీపాల ఏర్పాటు పనులపై అధికారులకు పలు కీలక సూచనలు చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, పురాతన కట్టడాల సంరక్షణ బాధ్యత అందరిపై ఉందని తెలిపారు. చారిత్రాత్మక ప్రదేశాలను ఆహ్లాదకరంగా తీర్చిదిద్ది పర్యాటక కేంద్రాలుగా అభివృద్ధికి చర్యలు చేపట్టాలని సూచించారు. జిల్లాలోని పలు చారిత్రాత్మక ప్రదేశాలను దశలవారీగా అభివృద్ధి చేయాలని అధికారులను ఆదేశించారు. పర్యాటకులను ఆకర్షించే విధంగా అన్ని సౌకర్యాలను కల్పించాలన్నారు. హైమస్ లైట్లను ఏర్పాటు చేసి ఎటువంటి అసాంఘిక కార్యకలాపాలకు తావు లేకుండా చూడాలన్నారు.అనంతరం పట్టణంలోని బస్టాండ్ సమీపంలోని ధర్మసాగర్ చెరువు మినీ ట్యాంక్ బండ్ ను కలెక్టర్ పరిశీలించారు. మినీ ట్యాంక్ బండ్ ను సుందరంగా తీర్చిదిద్దాలన్నారు. మురికినీరు చెరువులో కలవకుండా చర్యలు తీసుకోవాలని, వాహనాల పార్కింగ్ కు స్థలాన్ని గుర్తించాలని ఆదేశించారు. ట్యాంక్ బండ్ పరిసర ప్రాంతాలలో నిరంతరం మెరుగైన పారిశుద్ధ్య కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఆర్ అండ్ బి ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ అశోక్ కుమార్, మున్సిపల్ డిప్యూటీ ఇంజనీర్ హరిభువన్, నిర్మల్ అర్బన్ తహసిల్దార్ రాజు, అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## ఆస్తి పన్ను వసూలు వంద శాతం పూర్తి చేయాలి - స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్

**నిర్మల్, నవంబర్ 30, సూర్య మేజర్ న్యూస్**

ఆస్తి పన్ను వసూలు వంద శాతం పూర్తి చేయాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్ అధికారులను ఆదేశించారు.శనివారం సాయంత్రం కలెక్టరేట్ సమావేశ మందిరంలో మున్సిపల్ శాఖ అధికారులతో అదనపు కలెక్టర్ పలు అంశాలపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, పట్టణ ప్రాంతాలలో వాణిజ్య, గృహ తదితర పన్నుల వసూలు త్వరితగతిన వందశాతం పూర్తి చేయాలన్నారు. సకాలంలో పన్నులు చెల్లించని వారికి చట్ట ప్రకారం నోటీసులు జారీ చేసి చర్యలు తీసుకోవాలన్నారు. ఇప్పటివరకు వసూలు చేసిన పన్నులు, బకాయి పన్నులకు సంబంధించి వివరాలను అధికారులను ఆయన అడిగి తెలుసుకున్నారు. సింగిల్ యూసేజ్ ప్లాస్టిక్ నిషేధాన్ని పకడ్బందీగా అమలు చేయాలన్నారు. పట్టణ ప్రాంతాలలో నిరంతరం మెరుగైన పారిశుద్ధ్య కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. అనునిత్యం అన్ని విద్యుత్ దీపాలు సక్రమంగా వెలిగేలా పర్యవేక్షణ ఉండాలన్నారు. పట్టణ ప్రాంతాలలోని అన్ని రకాల వ్యాపారస్తులు తప్పనిసరిగా వాణిజ్య లైసెన్సులు కలిగి ఉండేలా చర్యలు తీసుకోవాలన్నారు. కొత్త మంచినీటి కుళాయిల ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని అన్నారు. పట్టణ ప్రాంతాలలో నడుస్తున్న మహిళా శక్తి క్యాంటీన్ల నిర్వహణ తీరును అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ సమావేశంలో నిర్మల్, బైంసా, ఖానాపూర్ మున్సిపల్ కమిషనర్లు ఖమర్ అహ్మద్, మనోహర్, రాజేష్ కుమార్ లు మెప్మా పీడీ సుభాష్, శానిటరీ ఇన్స్పెక్టర్లు, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.






## విద్యార్థులు అన్ని రంగాల్లో రాణించాలి - నూతన ఆవిష్కరణల పట్ల ఆలోచన చేయాలి - జిల్లా విద్యాశాఖ అధికారి రామారావు




**నిర్మల్ నవంబర్ 30, సూర్య మేజర్ న్యూస్**

ప్రజాపాలన-ప్రజా విజయోత్సవాలలో భాగంగా జిల్లా విద్యాశాఖ తరపున ఈరోజు నిర్వహించిన జిల్లా స్థాయి వ్యాసరచన పోటీలలో గెలుపొందిన విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ, విద్యార్థులు చదువు తో పాటు అన్ని రంగాలలో రాణించాలని జిల్లా విద్యాశాఖ అధికారి రామారావు తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, నేటి విద్యార్థులు అన్నీ అంశాలలో ముఖ్యంగా సాంకేతిక అంశాలలో చాలా చురుకుగా ఉన్నారని, వీరు విజ్ఞాన అంశాల పట్ల, సామాజిక అంశాల పట్ల శ్రద్ధ వహించి, సమాజానికి, ప్రజలకు అవసరమైన నూతన అబిస్కరణల కొరకు ఆలోచన చేసి, పునరుత్పాదక వనరుల లభ్యత కు బీజం వేయాలన్నారు.ఈ సందర్భంగా ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు ప్రజా పాలన-ప్రజా విజయోత్సవాల్లో భాగంగా మండల స్థాయిలో ఈనెల 27 లోపు వ్యాసరచన పోటీలను పూర్తి చేసి, మండల స్థాయిలో ప్రథమ ద్వితీయ, తృతీయ స్థానాలను నిర్ణయించడం జరిగింది. ఇలా మండల స్థాయిలో ప్రథమ ద్వితీయ తృతీయ స్థానాల్లో నిలిచిన విద్యార్థులందరికీ ఈరోజు నిర్మల్ సోఫీ నగర్ లోని తెలంగాణ గురుకుల పాఠశాల మరియు కళాశాలలో పునరుత్పాదక ఇందన వనరులు అనే అంశం మీద వ్యాసరచన పోటీలను నిర్వహించడం జరిగింది.ఈ పోటీలకు అన్ని మండలాల నుండి మొత్తం 49 మంది విద్యార్థులు హాజరయ్యారు. వీరు రాసిన అంశాలను పరిశీలించి న్యాయ నిర్ణేతలైన నవీన్ కుమార్ ,సిలారి మధుసూదన్, భూమన్న యాదవ్, చైతన్య రాణి లు కలిసి విశ్లేషణ చేసి ప్రథమ, ద్వితీయ,తృతీయ స్థానాలను నిర్ణయించడం జరిగింది. ఈ పోటీలలో ప్రథమ స్థానంలో కేజీబీవీ సోన్ 9వ తరగతి విద్యార్థిని బి. సస్మిక, ద్వితీయ స్థానంలో నర్సాపూర్ ఉన్నత పాఠశాల 9వ తరగతి విద్యార్థి డి. ఉదయ్ కిరణ్,తృతీయ స్థానంలో రాజురా ఉన్నత పాఠశాల 10వ తరగతి విద్యార్థి ఏ. జహేంద్ర నిలిచారని వీరందరికి ప్రశంసా పత్రాలు మరియు జ్ఞాపికలు ప్రధానం చేశారు.స్థానిక గురుకుల పాఠశాల 9వ తరగతి విద్యార్థిని బి. గంగోత్రి ప్రత్యేక ప్రశంస పత్రాన్ని అందుకున్నారు.జిల్లా స్థాయిలో ప్రథమ ద్వితీయ తృతీయ స్థానాల్లో నిలిచిన ముగ్గురు విద్యార్థులు హైద్రాబాద్ లో ఈనెల మూడవ తేదీన నిర్వహించే రాష్ట్రస్థాయి పోటీలలో పాల్గొంటారని ఆయన తెలియజేశారు.ఈ కార్యక్రమంలో పరీక్షల సహాయ కమిషనర్ పద్మ, గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ డానియల్, సెక్టోరల్ అధికారులు రాజేశ్వర్, ప్రవీణ్ కుమార్, లింబాద్రి, పాఠశాల ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## ట్రాక్టర్, ద్విచక్ర వాహనంపై ప్రయాణించి గ్రామాల్లో పర్యటించిన ఎమ్మెల్యే

**ఉట్నూర్ ,నవంబర్ 30, సూర్య మేజర్ న్యూస్**

ఉట్నూర్ మండలంలోని వంకతుమ్మ గ్రామంలో శనివారం ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మభొజ్జు పటేల్ పర్యటించారు. ఈసందర్భంగా గ్రామానికి వెళ్లే దారిలో వాగులు వంకలు ఉండటంతో దానిపై ద్విచక్ర వాహనం ట్రాక్టర్ల పై ప్రయాణించి గ్రామానికి చేరుకున్నారు. అనంతరం గ్రామంలో నిర్వహిస్తున్న వైద్య శిబిరాన్ని పరిశీలించి గిరిజన ఆదివాసులకు నాణ్యమైన మంచి వైద్యం అందించాలని వైద్యులను ఎమ్మెల్యే ఆదేశించారు. అనంతరం గ్రామస్తులతో సమావేశమై వారు ఏదుర్కొంటున్న సమస్యలను అదిగి తెలుసుకున్నారు. ఖానాపూర్ నియోజకవర్గంలోని అన్ని గ్రామాలను అభివృద్ధి చేస్తానని హామీ ఇచ్చారు.



## కార్మికులు గైర్హాహాజరు శాతాన్ని తగ్గించుకొని, హాజరు శాతాన్ని పెంచాలి - ఏరియాలో నవంబర్ మాసంలో 60 శాతం బొగ్గు ఉత్పత్తి- ఏరియా జిఎమ్ జి దేవేందర్

**మందమర్రి, నవంబర్ 30, సూర్య మేజర్ న్యూస్.**

సింగరేణి సంస్థ ఎదుగుదలలో కార్మికుల పాత్ర కీలకమైనదని, సంస్థలో పనిచేస్తున్న ఉద్యోగులు గైర్హాహాజరు శాతాన్ని తగ్గించుకొని, హాజరు శాతాన్ని పెంచాలని, కార్మికుల గైర్హాజరుతో బొగ్గు ఉత్పత్తి కుంటుపడుతుందని, భూగర్భ గనుల్లో కార్మికులు రోజు వారీగా విధుల్లో పాల్గొని 100 శాతం ఉత్పత్తి సాధించేందుకు కృషి చేయాలని ఏరియా సింగరేణి జనరల్ మేనేజర్ జి దేవేందర్ తెలిపారు. శనివారం జీఎం కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్ లో



ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో నవంబర్ మాసం బొగ్గు ఉత్పత్తి ఉత్పాదకత వివరాలను వెల్లడించారు. ఈ సందర్భంగా జిఎం మాట్లాడుతూ ఏరియాలో నవంబర్ మాసానికి గాను నిర్దేశించిన లక్ష్యంలో 60% బొగ్గు ఉత్పత్తి సాధించడం జరిగిందని తెలిపారు. భూగర్భ గనుల్లో నిర్దేశించిన లక్ష్యానికి గాను 67% మాత్రమే సాధించామని, ఉపరితల గని ఆర్కేపీ ఓసిలో 106% సాధించామని, కేకే ఓసిలో 59% మాత్రమే ఉత్పత్తి సాధించామని తెలిపారు. ఏరియాలోని నాలుగు భూగర్భగనులు రెండు ఓపెన్ కాస్ట్ గనులు నవంబర్ మాసానికి గాను 3.12 లక్షల టన్నులకు గాను 1.88 లక్షల టన్నుల బొగ్గు ఉత్పత్తి సాధ్యమైందని, ఏరియాలో ఆశించిన విధంగా బొగ్గు ఉత్పత్తి లేదని, ఉత్పత్తిలో వెనుకంజలో ఉన్నామని, బొగ్గు ఉత్పత్తిని పెంచేందుకు తగిన ప్రణాళికలు సిద్ధం చేస్తున్నామని అన్నారు. భూగర్భగనుల్లో కార్మికుల హాజరు శాతం తక్కువగా ఉండటంతో ఉత్పత్తిపై తీవ్ర ప్రభావం పడుతుందని, కార్మికుల హాజరు శాతం మెరుగయ్యేలా చర్యలు చేపట్టి బొగ్గు ఉత్పత్తి పెంచేందుకు కృషి చేస్తామని అన్నారు. ఏరియాలోని ఆర్కే ఓసీపి లో 100% సాధించగా కేకే ఓసీపీలో బొగ్గు ఆశజనకంగా లేదని ఓపెన్ కాస్ట్ గనుల్లో ఓబీ వెలికితీత పనులు ముమ్మరం చేసి బొగ్గు ఉత్పత్తి పెంచుతామని స్పష్టం చేశారు. ఏరియాలో రక్షణతో కూడిన బొగ్గు ఉత్పత్తికి అధికారులు సూపర్వైజర్లతో తగిన ప్రణాళికలు సిద్ధం చేస్తున్నామని, అధికారులు, యునియన్ నాయకులు, కార్మికుల సమిష్టి కృషితో ఏరియా వార్షిక లక్ష్యాలను అధిగమించి, రక్షణ తో పాటు ఉత్పత్తి ఉత్పాదక పెంచాలని జిఎం ఆకాంక్షించారు. ఈ సమావేశంలో డీజీఎం ఈఎండ్ఎం వెంకటరమణ, డీజీఎం ఐఈడి రాజన్న, పర్సనల్ మేనేజర్ ఎస్ శ్యాంసుందర్, సివిల్ ఎస్ఈ రాము, డివైపీఎం ఎండి ఆసిఫ్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి ఉద్యోగికి పదవి విరమణ అనివార్యం - జిఎం జి దేవేందర్

**మందమర్రిటౌన్, నవంబర్ 30, సూర్య మేజర్ న్యూస్.**

ప్రతి ఒక్క ఉద్యోగికి పదవి విరమణ అనివార్యమని ఏరియా జిఎం జి దేవేందర్ అన్నారు. మందమర్రి ఏరియాలోని జనరల్ మేనేజర్ కార్యాలయంలో విధులు నిర్వహిస్తున్న డిప్యూటీ సూపరిండెంట్ సాంబశివరెడ్డి, ఆఫీస్ సూపరిండెంట్ దామోదర్ లు ఈనెల పదవీ విరమణ పొందుతున్న సందర్భంగా స్థానిక ఎల్లందు క్లబ్ ఆవరణలో శనివారం మందమర్రి జనరల్ మేనేజర్ జి దేవేందర్ అధ్యక్షతన పదవి విరమణ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జిఎం మాట్లాడుతూ పదవి విరమణ అనంతరం ఆయురారోగ్యాలతో సంతోషంగా జీవనం జరగాలని, అలాగే ఏరియాకు వారు చేసిన సేవలను కొనియాడారు. ఈ సందర్భంగా పదవి విరమణ పొందుతున్న అధికారులకు ఏరియా ఉన్నతాధికారులు జ్ఞాపికను అందజేసి, శాలువా కప్పి, ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో డిజిఎం ఈ అండ్ ఎం వెంకటరమణ, పర్సనల్ మేనేజర్ శ్యాంసుందర్, జిఎం కార్యాలయ సీనియర్ అధికారులు,హెచ్ఓడిలు,కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.



## జాతీయ సాధన సర్వేలో జిల్లాను మంచి స్థానంలో ఉంచాలి - జిల్లా అదనపు కలెక్టర్ దీపక్ తివారి

**ఆసిఫాబాద్ ప్రతినిధి ,30 నవంబర్ ,సూర్య మేజర్ న్యూస్**

జాతీయ సాధన సర్వేలో జిల్లాను మంచి స్థానంలో ఉంచాలని జిల్లా అదనపు కలెక్టర్ దీపక్ తివారి అన్నారు. శనివారం జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కలెక్టరేట్ భవన సమావేశ మందిరంలో



డిసెంబర్ 4న నిర్వహించనున్న జాతీయ సాధన సర్వే పరీక్షల నిర్వహణపై అన్ని యాజమాన్యాల పరిధిలోని పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు, మండల విద్యాధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ జాతీయ సాధన సర్వేలో జిల్లాను ముందుండేలా అధికారులు సమన్వయంతో కృషి చేయాలని తెలిపారు. జిల్లాలో ఎంపికైన 81 పాఠశాలలలో 3, 6, 9 తరగతుల విద్యార్థులకు సాధన పరీక్షలు ఉన్నందున విద్యార్దులను సన్నద్ధం చేయాలని తెలిపారు. పరీక్షలు ఓ. ఎం. ఆర్. పద్ధతిలో జరుగుతాయని, ఇది వరకే పాఠశాలలకు అభ్యాసన పుస్తకాలు అందించడం జరిగిందని, విద్యార్థులకు వారాంతపు పరీక్షలు నిర్వహించడం జరిగిందని, ఇలాంటి ఆందోళన చెందకుండా విద్యార్థులు 100 శాతం పరీక్షలకు హాజరయ్యే విధంగా చర్యలు తీసుకోవాలని, ఈ పరీక్షలకు పరిశీలకులు వస్తున్నందున పాఠశాలలలో పండుగ వాతావరణం నెలకొనేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో విద్యాశాఖ నాణ్యత కో-ఆర్డినేటర్ శ్రీనివాస్, జిల్లా ఉమ్మడి పరీక్షల కార్యదర్శి వెంకటేశ్వర్లు, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## వైద్యం కొరకు రైల్వే కార్మికులకు రెఫరల్ సౌకర్యం కల్పించాలని డిమాండ్

### - బెల్లంపల్లి రైల్వే స్టేషన్ ఎదుట రైల్వే ఉద్యోగులు, కార్మికుల ధర్నా.

**బెల్లంపల్లి, నవంబర్ 30, సూర్య మేజర్ న్యూస్:**

బెల్లంపల్లి రైల్వే సేక్షన్‌లో మందమర్రి నుంచి మహారాష్ట్రలోని మానిఘర్ వరకు గల వివిధ డిపార్ట్ మెంట్లు,రైల్వే స్టేషన్‌లలో పనిచేస్తున్న రైల్వే కార్మికులకు, ఉద్యోగులకు ప్రైవేట్ ఆస్పత్రులకు రెఫరల్ సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేస్తూ రైల్వే కార్మికులు, ఉద్యోగులు నిరసన తెలిపారు.శనివారం బెల్లంపల్లి రైల్వే స్టేషన్ ఎదుట భోజనం విరామ సమయం బైఠాయించి ధర్నా చేపట్టారు. ఈ ధర్నాకు నాయకత్వం వహించిన లోకో పైలట్ విభాగం నాయకుడు అజయ్ కుమామార్ మాట్లాడారు. బెల్లంపల్లి రైల్వే సెక్షన్ లోని మందమర్రి నుంచి మహారాష్ట్రలోని మాణిగర్ వరకు గల వివిధ రైల్వే డిపార్ట్ మెంట్ల లో దాదాపు 2 వేల మందికి పైగా రైల్వే కార్మికులు ఉద్యోగులు పనిచేస్తున్నారన్నారు. ఈ కార్మికులు వైద్యం కొరకు బెల్లంపల్లి పట్టణంలోని రైల్వే డిస్పెన్సరీకీ వస్తారన్నారు. ఇక్కడ కనీస వైద్య సౌకర్యాలు కల్పించడంలో రైల్వే శాఖ నిర్లక్ష్యం వహిస్తుందన్నారు. కాజీపేట, కొత్తగూడెం, డోర్నకల్ సికింద్రాబాద్ రైల్వే డిపోలలో పనిచేస్తున్న కార్మికులకు దక్షిణ మధ్య రైల్వే శాఖ అప్రాంతంలో వివిధ ప్రైవేట్ ఆస్పత్రులకు రైల్వే కార్మికులకు రెఫరల్ ఆసుపత్రి సౌకర్యాన్ని కల్పించిందని ఆయన తెలిపారు. బెల్లంపల్లి డిపోలో,సెక్షన్‌లో పనిచేస్తున్న ఉద్యోగులు,కార్మికులకు మంచిర్యాలకు రిఫరల్ సౌకర్యం కల్పించాలని ఆయన డిమాండ్ చేశారు. ఇప్పటికైనా దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్, డివిజనల్ మేనేజర్ లు వెంటనే స్పందించి రెఫరల్ సౌకర్యం కల్పించని ఎడల పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. ఈ ధర్నాలో పెద్ద సంఖ్యలో రైల్వే కార్మికులు, ఉద్యోగులు పాల్గొన్నారు.




## మాదకద్రవ్యాల నిర్మూలిద్దాం ఆత్మహత్యలను అరికడదాం

**నిర్మల్,నవంబర్ 30,సూర్య మేజర్ న్యూస్**

నిర్మల్ మండలం ముజ్గీ గ్రామంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థులకు సోషల్ జస్టిస్ ఫర్ వరల్డ్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ ఆధ్వర్యంలో మాదకద్రవ్యాల వినియోగం వల్ల కలిగే అనర్థాలను వివరించే కార్యక్రమాన్ని చేపట్టి భారీ ర్యాలీ చేపట్టారు. ఈ




సందర్భంగా ఉత్తర తెలంగాణ ఇన్చార్జి చైర్మన్ డాక్టర్ సాప పండరి మాట్లాడుతూ యువత మత్తు పానీయాలకు బానిసలు అవుతూ తల్లిదండ్రులు తమ పిల్లలపై పెట్టుకున్న ఆశలను అడియాశలు చేస్తూ సిగరెట్,గంజాయి,గుట్కా, తంబాకు,వైన్,కొకైన్,వైట్నర్ వంటి మత్తు పదార్థాలను తీసుకుంటూ ఆత్మహత్యలకు పాల్పడుతూ తల్లిదండ్రులకు కడుపుకోత మిగిలిస్తున్నారని,కావున విద్యార్థులు మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలని తెలియజేశారు.అనంతరం మహిళా విభాగం జిల్లా చైర్మన్ రాపర్తి అనూష మాట్లాడుతూ చిన్న పిల్లలకు చాక్లెట్స్,పాప్ కార్న్ వంటి వాటిలో మత్తు పదార్థాలు కలిపి అమ్ముతున్నందున వాటికి దూరంగా ఉండాలని తెలియజేశారు.ముధోల్ తాలూకా వైస్ చైర్మన్ వాల్కోడ్ పెంటాజి మ్యాజిక్ అండ్ మ్యూజిక్ రూపంలో పిల్లలు లక్ష్యసాధన దిశ ఎలా ఉంటే అలా ఎదుగుతారాని తెలిపారు. ఈ కార్యక్రమంలో సోషల్ జస్టిస్ ఫర్ వరల్డ్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ నిర్మల్ మండల చైర్మన్ వంశీకృష్ణ,నిర్మల్ మండల డైరెక్టర్ సబ్బని సంజీవ్,నిర్మల్ మండల ప్రెసిడెంట్ కోలుకొండ నరసయ్య,నిర్మల్ మండల వైస్ చైర్మన్ పోలీస్ భీమేష్,పాఠశాల ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు సుధీర్ కుమార్,ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాము,ఉపాధ్యాయ బృందము,ముఖ్య అతిథులు చామనపల్లి సుదర్శన్,బక్కురి రవి,గుండారపు రాకేష్,విడిసి చైర్మన్ జక్కుల ప్రభాకర్,వీడిసి కమిటీ సభ్యులు,గ్రామస్తులు అశ్వద్ధామ,భయ్య రమేష్,గంగయ్య పలువురు గ్రామస్తులు పాల్గొన్నారు.అనంతరం "మాదక ద్రవ్యాల నిర్మూలన""''' అంశంపై వ్యాసరచన పోటీలు నిర్వహించగా ప్రథమ బహుమతి దీక్షిత(10వ తరగతి),ద్వితీయ బహుమతి గీతిక గెలుచుకున్నారు.పరీక్షల్లో పాల్గొన్న విద్యార్థులను ప్రోత్సహించడం కోసం కన్సోలేషన్ బహుమతులు అందించారు.

## పదవి విరమణ పొందిన ఉపాధ్యాయునికి ఘనంగా సన్మానం

**సోన్,నవంబర్ 30,సూర్య మేజర్ న్యూస్**

సోన్ మండలంలోని సిద్దులకుంట ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఆంగ్ల ఉపాధ్యాయులు చంద్రశేఖర్ రెడ్డి పదవీ విరమణ సందర్భంగా పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు,గ్రామస్తులు శాలువా,జ్ఞాపికలతో ఘనంగా సత్కరించారు.అనంతరం పలువురు ఉపాధ్యాయులు ఆయన చేసిన సేవలను కొనియాడారు.ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు హరీష్ రెడ్డి,ఉపాధ్యాయులు కడారి దశరథ్, చంద్రశేఖర్ రావు, టీ.నరేందర్, బి.నరేందర్, భూమారెడ్డి,మర్తుజాఖాన్, వివిధ సంఘ నాయకులు పాల్గొన్నారు.

## గ్రామపంచాయతీ కార్మికులను పర్మినెంట్ చేయాలి

**కడెం,నవంబర్ 30,సూర్య మేజర్ న్యూస్**

గ్రామపంచాయతీ ఉద్యోగ కార్మికులను ప్రభుత్వం పర్మినెంట్ చేయాలని సిఐటియు నిర్మల్ జిల్లా ప్రధాన కార్యదర్శి బొమ్మెన సురేష్ డిమాండ్ చేశారు. శనివారం మధ్యాహ్నం 3:00 ప్రాంతంలో కడెం మండలంలోని పెద్ద బెల్లల్ గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద నిర్వహించిన సమావేశంలో వారు మాట్లాడారు కార్మికుల వేతనాలకు ప్రభుత్వం ప్రత్యేక బడ్జెట్ కేటాయించి నెల నెల సిబ్బంది అకౌంట్లో జమ చేయాలన్నారు. పంచాయితీ సిబ్బందిని ప్రభుత్వం పర్మినెంట్ చేయాలని డిమాండ్ చేశారు. పెండింగ్లో ఉన్న వేతనాలను వెంటనే విడుదల చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిఐటియు.నాయకులు రాధ,రాములు,నవీన్,సాంబయ్య,భూమయ్య తదితరులు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత

**జన్నారం, నవంబర్ 30, సూర్య మేజర్ న్యూస్ :**

జన్నారం మండలం కామన్ పల్లికి చెందిన ఆటో డ్రైవర్ కామెర దుర్గయ్య ఇటీవల మృతి చెందాడు. ఆటో నడుపుతూ జీవనం సాగించే వ్యక్తి మృతి చెందడంతో ఆ కుటుంబం దిక్కుతోచని స్థితిలో కొట్టుమిట్టాడుతున్నారు. తోటి సహచరుడు దుర్గయ్య



మృతిచెందడంతో కవ్వాల్ ఆటో యూనియన్ ఆధ్వర్యంలో తలా ఇంత పోగు చేసిన పదివేల రూపాయలతో పాటు నిత్యవసర సరుకులను శనివారం ఆ కుటుంబానికి అందజేసి మానవత్వాన్ని చాటుకున్నారు. ఈ కార్యక్రమంలో యూనియన్ అధ్యక్షులు పంబాల నర్సయ్య, కార్మికులు ఉన్నారు.

## అనారోగ్యంతో జింక మృతి

**జన్నారం, నవంబర్ 30, సూర్య మేజర్ న్యూస్ :**

జన్నారం మండల కేంద్రంలో గల జింకల శరణాలయంలో జింక మృతి చెందినట్లు ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. శనివారం కొందరు వాట్స్ ఆప్ గ్రూపులలో మృతి చెందిన జింక ఫోటోను



ప్రచారం చేయడంతో అటవీ అధికారులు స్పందించి మృతి చెందిన జింకను అధికారులు ఆదేశాల మేరకు పంచనామా చేసి పూడ్చివేశారు. జింకల శరణాలయంలో జంతువులకు సరిగా మేత పెట్టకపోవడంతోనే బక్క చిక్కి చలికి తాళలేక రెండు రోజుల క్రితం మృతి చెందినట్లు ప్రచారం జరుగుతుంది. ఈ విషయంలో జన్నారం డిప్యూటీ రేంజ్ ఆఫీసర్ తిరుపతిని ఫోన్లో సంప్రదించగా విపరీతమైన చలికి జింక అనారోగ్యానికి గురై మృతి చెందిందని తెలిపారు. మృతి చెందిన జింక వయస్సు పైబడిందని, జింకల శరణాలయంలో జింకలను కాపాడటానికి ప్రత్యేకంగా మనుషులను ఉంచడం జరిగిందని, సిబ్బంది లోపం ఏమాత్రం లేదని తెలిపారు.

## ప్రజాపాలన లో భాగంగా రైతు పండుగ ను జరుపుకున్నా సోనాలా గ్రామ రైతులు

**బోథ్, నవంబర్ 30,సూర్య మేజర్ న్యూస్**

బోథ్ నియోజకవర్గంలో ఉన్న సోనాలా గ్రామ రైతులు ప్రజా పాలనాలో భాగంగా రైతులు రైతు పండుగ ను ఘనంగా జరుపుకున్నారు. రెండవ విడుతా రుణమాఫీ చేసిన సందర్భంగా రైతులు సంతోషంతో టపాసులు పేల్చి వారి ఆనందాన్ని నిరూపించారు. ఈ సందర్భంగా మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ అమృత్ రావు పాటిల్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమక్షంలో మ రైతులకు రుణమాఫీ జరిగింది అని అన్నారు. అలాగే సోనాలా గ్రామాన్ని నూతన మండలం చేసినందుకు మ గ్రామస్తులు రైతులు యువకులు చాలా ఆనందంగా ఉన్నారని అన్నారు. రాబోవు రోజుల్లో సోనాలా గ్రామం అభివృద్ధి పథకం లో కొనసాగడానికి మ వంతు సహాయ సహకారాలు ఉంటాయని అన్నారు. ఈ కార్యక్రమం లో మాజీ మార్కెట్ డైరెక్టర్ అమృత్ రావు పాటిల్ గాజుల పోతన్న కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గంగారెడ్డి ఏరేకార్ యస్వంత్ రావ్ అలాగే గ్రామస్తులు రైతులు ఉన్నారు.



సూర్య

ఆదివారం 01డిసెంబర్ 2024

# అన్ని రంగాలలో జిల్లా అభివృద్ధి

## - జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

**మంచిర్యాల ప్రతినిధి,నవంబర్ 30, సూర్య మేజర్ న్యూస్ :**
మంచిర్యాల జిల్లాను అన్ని రంగాలలో అభివృద్ధి చేసే దిశగా సమిష్టిగా కృషి చేస్తున్నామని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. ప్రభుత్వం చేపట్టిన ప్రజా పాలన ప్రజా విజయోత్సవాలలో భాగంగా శనివారం జిల్లా కేంద్రంలోని కాలేజ్ రోడ్డులో గల పద్మనాయక కళ్యాణ మండపంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక కార్యక్రమానికి మంచిర్యాల నియోజకవర్గ శాసనసభ్యులు కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు తో కలిసి హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఏడాది కాలంలో రాష్ట్రంలో చేపట్టిన సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలందరికీ తెలిసే విధంగా ప్రజా పాలన ప్రజా విజయోత్సవాల కార్యక్రమాన్ని నిర్వహిస్తుందని తెలిపారు. ప్రభుత్వం ప్రవేశపెట్టి అమలు చేస్తున్న పథకాలను జిల్లాలోని అర్హత కలిగిన ప్రతి లబ్ధిదారుడికి అందించే విధంగా అధికార యంత్రాంగం కృషి చేస్తుందని తెలిపారు. ప్రభుత్వం చేపట్టిన ప్రజా పాలన కార్యక్రమంలో దరఖాస్తు చేసుకున్న ప్రతి అభ్యర్థి దరఖాస్తును పరిశీలించి అర్హత గల వారికి ప్రభుత్వ పథకాల ఫలాలను అందించడం జరుగుతుందని తెలిపారు. విద్య, వైద్య రంగాలలో జిల్లాను ముందంజలో ఉంచే విధంగా ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు.

మంచిర్యాల నియోజకవర్గ శాసనసభ్యులు మాట్లాడుతూ జిల్లా సమగ్ర అభివృద్ధితో అప్రతిహతంగా ముందుకు సాగుతుందని అన్నారు. ఉమ్మడి అదిలాబాద్ జిల్లా ఇంద్రవెల్లి ఆదివాసి సభలో చెప్పిన ప్రకారంగా ప్రభుత్వం తన వాగ్దానాలను అమలు చేస్తుందని తెలిపారు. ప్రభుత్వం బాధ్యతలు చేపట్టిన సంవత్సర కాలంలో అన్ని రంగాలను ముందుకు తీసుకెళ్తుందని, రాబోయే 4 సంవత్సరాలలో





రాష్ట్రంలోని ప్రతి నియోజకవర్గాన్ని అభివృద్ధి చేసి ఆదర్శంగా నిలుస్తుందని అన్నారు. రైతు సంక్షేమంలో భాగంగా 2023లో చేపట్టిన ధాన్యం కొనుగోలు కేంద్రాల ద్వారా రైతుల వద్ద నుండి ఆఖరి గింజ వరకు కొనుగోలు చేయడం జరిగిందని, ఈ సంవత్సరం సైతం రైతులకు లబ్ధి చేకూరే విధంగా కొనుగోలు చేపడతామని తెలిపారు. జిల్లాలోని రైతులకు పంట సాగు కొరకు సాగునీటిని పూర్తిస్థాయిలో అందించడం జరుగుతుందని, ఆయకట్టు చివరి వరకు ప్రతి పంటకు సాగునీరు అందించే దిశగా కృషి చేస్తున్నామని తెలిపారు. జిల్లాలోని గూడెం ఎత్తిపోతల పథకం ద్వారా ప్రాజెక్టు దిగువ ప్రాంతాలలో పంట సాగుకు నీటిని అందించడం జరుగుతుందని తెలిపారు. వేసవి కాలంతో సంబంధం లేకుండా జిల్లాలోని ప్రతి ఇంటికి నిరంతరాయంగా త్రాగునీటిని సరఫరా చేయడం జరుగుతుందని తెలిపారు. విద్య, వైద్య రంగాలపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారిస్తుందని, జిల్లాలోని 283 పాఠశాలలలో ఆదర్శ పాఠశాలల కమిటీ ఆధ్వర్యంలో అన్ని సౌకర్యాలు కల్పించడం జరిగిందని తెలిపారు. జిల్లా జనాభాకు అనుగుణంగా పూర్తి స్థాయిలో విద్య, వైద్యం అందించేందుకు ప్రణాళికాబద్ధంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. జిల్లా నడిబొడ్డున 300 కోట్ల రూపాయల అంచనా వ్యయంతో ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి నిర్మాణానికి శంకుస్థాపన చేయడం జరిగిందని, మెరుగైన వైద్యం కోసం ఇతర ప్రాంతాలకు వెళ్లకుండా ఇక్కడే అందించేందుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. మంచిర్యాల పట్టణంలో వరద ముంపు ప్రాంత ప్రజల సంరక్షణ కొరకు 260 కోట్ల రూపాయల వ్యయంతో కరకట్ట నిర్మాణంలో భాగంగా టెండర్ ప్రక్రియ పూర్తి చేసి పనులు ప్రారంభించేందుకు సిద్ధంగా ఉన్నామని తెలిపారు. ప్రజలకు మరిన్ని వైద్య సేవలు అందించేందుకు క్యాన్సర్ ఆసుపత్రి ఏర్పాటుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. అంతర్జాతీయ స్థాయిలో 30 కోట్ల రూపాయలతో క్రీడారంగ అభివృద్ధిలో భాగంగా స్టేడియం నిర్మాణానికి చర్యలు తీసుకుంటున్నామని, ఈ క్రమంలో స్థల పరిశీలన జరుగుతుందని తెలిపారు. మంచిర్యాల పట్టణంలోని వ్యాపారస్తుల సహకారంతో పట్టణాన్ని మరింత ఆధునికరించే దిశగా చర్యలు తీసుకుంటామని తెలిపారు. జిల్లాలోని హాజీపూర్ మండలం గుడి పేటలో మోడల్ ప్రాజెక్టు కింద ఫిష్ పాండ్ ఏర్పాటుకు స్థల పరిశీలన జరుగుతుందని, జిల్లాలో పరిశ్రమల అభివృద్ధి కోసం 240 ఎకరాలలో ఇండస్ట్రియల్ కారిడార్, ఐ. టి. పార్క్ ఏర్పాటుకు కృషి చేస్తున్నామని తెలిపారు. త్వరలో మంచిర్యాల మున్సిపాలిటీని గ్రేడ్ 1 మున్సిపల్ కార్పొరేషన్ గా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తామని తెలిపారు.ప్రజా పాలన ప్రజా విజయోత్సవాలలో భాగంగా హైదరాబాద్ నుండి వచ్చిన ప్రొఫెసర్ అలేఖ్య పుంజాల కళాబృందం, జిల్లా తెలంగాణ సాంస్కృతిక సారథి కళాకారులు ఆలపించిన గీతాలు, ప్రదర్శనలు అందరినీ ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు, సంబంధిత అధికారులు ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

---

### భారతీయ జనతా పార్టీ బెల్లంపల్లి పట్టణ సంస్థాగత ఎన్నికల ప్రక్రియ



**బెల్లంపల్లి, నవంబర్ 30, సూర్య మేజర్ న్యూస్:**
బెల్లంపల్లి పట్టణ అధ్యక్షురాలు దార కళ్యాణి ఆధ్వర్యంలో బూత్ స్థాయి ఎన్నికల ప్రక్రియ ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బీజేవైఎం జిల్లా అధ్యక్షుడు బెల్లంపల్లి పట్టణ సంస్థాగత ఎన్నికల సంయోజక్ బొలిశెట్టి అశ్విన్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా పోలింగ్ బూత్ లో 100.సభ్యత్వాలు పూర్తిచేసి క్రియాశీల సభ్యత్వం కలిగిన వారికి బూత్ ఎన్నికల ఫామ్ ఇవ్వడం జరిగింది. ఆ పోలింగ్ బూత్ లో బూత్ అధ్యక్షుడిని అదే బూత్ కి సంబంధించిన పార్టీ సభ్యుడు ప్రతిపాదించడం జరిగింది. ఈరోజు పోలింగ్ బూత్ 11.మందితో కమిటీ ఫామ్ నింపి ఇవ్వడం జరిగింది. ఇప్పటివరకు 16 బూత్ లకు భూత్ అధ్యక్షులను ఎన్నుకోవడం జరిగింది. ఈ సందర్భంగా అశ్విన్ రెడ్డి మాట్లాడుతూ పట్టణంలోని అన్ని పోలింగ్ బూత్లలో ఇదేవిధంగా క్రియాశీలం సభ్యత్వం పూర్తి చేసుకొని సంస్తాగత బూత్ స్థాయి ఎన్నికల ప్రక్రియ తొందరగా పూర్తి చేయాలని తెలియజేయడం జరిగింది అంతేకాకుండా ప్రతి పోలింగ్ బూత్ లో 11. మందితో కమిటీ వేయాలని తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో అసెంబ్లీ కన్వీనర్ రాచర్ల సంతోష్ కుమార్, మండల సభ్యత్వ నమోదు కన్వీనర్ మద్దెర్ల శ్రీనివాస్, మహిళా మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి గోమాస కమల పట్టణ కార్యదర్శి సల్లం సుమలత, ఎస్సీ మోర్చా కార్యదర్శి కల్లెపల్లి నవీన్, ఎస్సీ మోర్చా జిల్లా కార్యవర్గ సభ్యులు ఎరుకల నర్సింగ్, కోదాటి కళావతి, కోదాటి స్వర్ణలత, సూర్య కృష్ణ, కార్యకర్తలు మరియు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

---

### ఆపద వేళ మేమున్నామని ఫీల్డ్ అసిస్టెంట్లు భరోసా

**మందమర్రి, నవంబర్ 30, సూర్య మేజర్ న్యూస్.**
ప్రమాదంలో గాయపడ్డ ఫీల్డ్ అసిస్టెంట్ కు సహోద్యోగులు ఆపద వేళ ఉన్న అతనికి ధైర్యం కల్పించి మేము ఉన్నామంటూ ఆపన్న హస్తం అందించి అండగా నిలిచారు. మందమర్రి మండలంలోని పొన్నారం గ్రామానికి చెందిన ఉపాధి హామీ పథకం ఫీల్డ్ అసిస్టెంట్, జిల్లా ఫీల్డ్ అసిస్టెంట్ల సంఘం అధ్యక్షులు లింగయ్య ఇటీవల జరిగిన ప్రమాదంలో తీవ్రంగా గాయపడి ఇంటివద్ద చికిత్స పొందుతున్నాడు. ఇట్టి విషయం తెలుసుకున్న మండలంలోని తోటి ఫీల్డ్ అసిస్టెంట్లు శనివారం ఆయన నివాసంలో కలిసి ప్రమాద వివరాలు తెలుసుకుని, అధైర్య పడవద్దని, అండగా ఉంటామని అతనికి ధైర్యం కల్పించి, త్వరగా కోలుకొవాలని ఆకాంక్షిస్తూ, బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేశారు. పరామర్శించిన వారిలో ఫీల్డ్ అసిస్టెంట్లు లింగాల రాజేందర్, భూమా, సత్యం, పుస్తె రవి, శంకరయ్య, బాపు రవి, రాజన్న, సత్యనారాయణ లు పాల్గొన్నారు.

---

# పేద ప్రజలకు ఉచితంగా కంటి పరీక్షలు

## - అదిలాబాద్ జిల్లా కోఆర్డినేటర్ ఎల్వి ప్రసాద్ ఐ ఇన్స్టిట్యూట్.

బోథ్, నవంబర్ 30,సూర్య మేజర్ న్యూస్
పేద ప్రజలకు ఉచితంగా కంటి వైద్య పరీక్షలు చేయడంలో ఎల్వీ ప్రసాద్ ప్రాథమిక నేత్ర వైద్య కేంద్రం ఎల్లప్పుడూ ముందంజలో ఉంటుందని ఎల్వీ ప్రసాద్ ఆదిలాబాద్ జిల్లా కోఆర్డినేటర్ సిరిగాదే వెంకటరమణ అన్నారు. శనివారం మండల కేంద్రంలో గల ఎల్వీ ప్రసాద్ విజన్ సెంటర్ లో 19 వ వార్షికోత్సవాన్ని కంటి పరీక్షలు చేయించుకున్న పలువురితో కేక్ కట్ చేసి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వెంకటరమణ మాట్లాడుతూ నవంబర్ 30 2005లో బోథ్ పట్టణంలో ఎల్వీ ప్రసాద్ ప్రాథమిక నేత్ర వైద్య కేంద్రం ఏర్పాటు చేయడం జరిగిందని విజయవంతంగా 19 సంవత్సరాలు పూర్తి చేసుకుని 20 వసంతంలోకి అడుగుపెడుతున్నామన్నారు. ఇప్పటివరకు 42 వేల మందికి ఉచితంగా కంటి పరీక్షలు చేశామన్నారు. 15000 మందికి ప్రాథమిక చికిత్స చేసి అద్దాల పై అవగాహన కల్పించామని, 13000 మంది పేషెంట్లకు కంటి అద్దాలు ఇచ్చామన్నారు. అవసరాన్ని బట్టి ఐదు వేల మంది పేషెంట్లకు ఆదిలాబాద్లోని శేషన్న చెన్నవార్ ఐ ఆసుపత్రికి రిఫర్ చేశామని అలాగే 2000 మంది పేషెంట్లకు కంటి సర్జరీ చేయించామని తెలిపారు. ఎల్వీ ప్రసాద్ ప్రధాన కార్యాలయం హైదరాబాదులో ఉందని ఏలాంటి కంటి పరీక్షల కైనా అక్కడ వైద్యం చేయబడుతుందన్నారు. ఇప్పుడు వచ్చిన కొత్త టెక్నాలజీ తో పేషంట్ల సమస్యను ఫోటో తీసి టెలి కన్సల్టేషన్ విధానంలో హైదరాబాదులో ఉన్న ప్రముఖ వైద్యులకు పంపడం జరుగుతుందని పేషెంట్ల సమస్యలను గుర్తించి ఆన్లైన్లోనే ప్రిస్క్రిప్షన్ ఇస్తారని ఆ ప్రిస్క్రిప్షన్ సహాయంతో టెక్నీషియన్లు పేషెంట్లకు సలహాలు ఇస్తారని తెలిపారు.ప్రస్తుత జీవన విధానంలో 40 సంవత్సరాలు దాటిన వారికి షుగర్ బీపీ లాంటి వ్యాధులు వస్తున్నందున అందరూ కూడా ప్రత్యేకంగా కంటి పరీక్షలు చేయించుకోవాలని సూచించారు.ఎల్వి ప్రసాద్ అన్ని ఆర్గనైజేషన్లతో, స్వచ్ఛంద సంస్థలతో కలిసి పని చేస్తుందని ఉచితంగా నేత్ర పరీక్ష నిర్వహిస్తుందని తెలిపారు. ఇప్పటికే 0-15 సంవత్సరాల విద్యార్థులకు ఉచితంగా కంటి వైద్య పరీక్షలు నిర్వహించామన్నారు. ఈ మధ్యనే మాసం లక్ష్మీ వెల్ఫేర్ సొసైటీ ద్వారా ఉచిత కంటి పరీక్షలు నిర్వహించామని ఇకముందు కూడా ఏలాంటి స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో పనిచేయడానికి సిద్ధంగా ఉన్నామన్నారు.ఈ కార్యక్రమంలో టెక్నీషియన్లు కృష్ణ, మాజీ సర్పంచ్ సురేందర్ యాదవ్, రమేష్ రెడ్డి, రమణ గౌడ్, సందీప్ సంతోష్ భోజరెడ్డి, బాలు తిరుమల్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

---

### రైతు పండుగ ముగింపు సభను ప్రత్యక్ష ప్రసారంలో వీక్షించిన అన్నదాతలు

**మందమర్రి, నవంబర్ 30, సూర్య మేజర్ న్యూస్.**
ప్రజాపాలన విజయోత్సవాల్లో భాగంగా మహబూబ్ నగర్ జిల్లా భుత్పూర్ మున్సిపాలిటీ పరిధిలోని అమిస్తాపూర్ మైదానంలో మూడు రోజుల పాటు నిర్వహించిన రైతు పండుగ - రైతు ముగింపు సదస్సును మందమర్రి మండలంలోని రైతులు వీడియో ప్రదర్శనల ద్వారా వీక్షించారు. శనివారం మహబూబ్ నగర్లో నిర్వహించిన పండుగల రైతు సదస్సు కార్యక్రమంలో మండలంలోని రైతు వేదికలో మండల రైతులకు ఏడాది పాలనలో రైతులకు చేకూరిన ప్రయోజనాలు, వ్యవసాయ, అనుబంధ పాడి, మత్స్య తదితర రంగాల్లో వస్తున్న ఆధునిక మార్పులు, నూతన విధానాలపై ప్రత్యక్ష ప్రసారంలో వీడియో ప్రదర్శన ద్వారా అన్నదాతలకు అవగాహన కల్పించారు. రైతు పండుగ సదస్సులో సీఎం రేవంత్ రెడ్డి పాల్గొన్న బహిరంగ సభలో రైతు సంక్షేమమే ప్రాధాన్యంగా సన్న వడ్లకు 500 రూపాయల బోనస్, రైతు రుణమాఫీ, ఇతర రైతు సంక్షేమ పథకాల గురించి వివరించిన కార్యక్రమాన్ని రైతులకు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ శాఖ అధికారి కిరణ్మయి, ఏఈఓలు ముత్యం తిరుపతి, కనకరాజు, మండలంలోని అన్నదాతలు పాల్గొన్నారు.